విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

భాజాపా, వైకాపాలను ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైంది

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర - చింతపల్లి : కేంద్రంలో మతోన్మాద, రాష్ట్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న బిజెపి, వైకాపాలను ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకట రమణ అన్నారు. ఆ పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అధ్య క్షతన నిర్వహించిన జిల్లా సమితి సమా వేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మతో న్మాద బీజేపీని, రాష్ట్రంలో నియంతృత్వ పరి పాలన చేస్తున్న వైకాపా ప్రభు త్వాలను 2024 సార్వత్రిక ఎన్నికలలో ఇంటికి సాగనంపేందుకు బిజెపి, వైకాపాయేతర పార్టీలన్నీ సమాయత్వం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. 13 లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన అదానీని ప్రధాని నరేంద్ర మోడీ వెనకేసుకు రావడం విడ్డూరం అన్నారు. బిజెపి యేతర రాష్ట్రాలలో పరిపాలన సాగిస్తున్న వారిని లొంగదీసుకునే పనిలో ఈ డీ, సి.బి.ఐ, ఇతర నిఘ వ్యవస్థలనే గాక, న్యాయ వ్యవస్థలను సైతం ప్రభావితం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, అదే వందాలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా నియంతృత్వ పోకడతో పరిపాలన సాగిస్తూ నాడు విభజన చట్టంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లకు డబ్బులు ఆశ చూపడమే గాక, 6, 7, 8 తరగతులు చదివిన వారిని కూడా ఓటర్లుగా నమోదు చేయించి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఘనత వైకాపాకే దక్కు తుందన్నారు. ప్రజా స్వామ్యాన్ని గొంతు నొక్కే విధంగా జీవోలను తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, లౌకిక పార్టీలన్నీ సమ న్వయంతో ఎదురు కోవలసిన తరుణం ఆసన్న మైందన్నారు. ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు బిజెపి, వైకాపాల తీరు పై ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సిగ్గే కొండలరావు, సుంకర విష్ణుమూర్తి, మొట్టడం రాజబాబు, జల్లి రాజబాబు, ఇంగువ రామారావు, గంజారి రమణ, అమర్, కొర్ర గోపాలరావు, కంకిపాటి సత్తిబాబు. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

స్వర్ణ భారతి స్టేడియంలో ఏర్పాట్లు సర్వం సిద్ధం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కు సర్వం సిద్ధమైంది. నేడు స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 37 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధాన పోటీ దారులుగా ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి కోరేడ్ల రామాప్రభ, వైసిపి అభ్యర్థి సీతం రాజు సుధాకర్, టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు, బిజెపి అభ్యర్థి పివిఎన్ మాధవుల మధ్య పోటీ జరిగింది.మొత్తం ఆరు జిల్లాల్లో పోలింగ్ 69.47 శాతం నమోదయింది. 2,00,926 ఓట్లు పోలయ్యాయి. జిల్లాల వారీగా చూస్తే విశాఖపట్నం జిల్లాలో మొత్తం ఓటర్లు 1,05,697 మంది ఉండగా, 112 పోలింగ్ కేంద్రాల్లో పురుషులు 36,532 మంది కాగా, మహిళలు 29,255 మంది , ఇతరుల ఒక్కరే ఓటేశారు. మొత్తం విశాఖ జిల్లాలో పోలైన ఓట్లు 65,789 కాగా, 62.24 శాతం పోలింగ్ నమోదయింది. విశాఖ పట్నం , విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కు విశాఖ జిల్లా స్వర్ణ భారతి ఇన్ డోర్ స్టేడియంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించిన విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతా రామరాజు, విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల అధికారులు, కౌంటింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డాఎ మల్లి కార్జున, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ కౌంటింగ్ సంబంధించి మరోసారి అవగాహన కల్పించేందుకు మాక్ కౌంటింగ్ నిర్వహించారు. మాక్ కౌంటింగ్ లో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కౌటింగ్ కు సంబం దించిన అన్ని ఏర్పాట్ల ను పూర్తి చేసినట్టు జిల్లా కలెక్టర్ డా ఎ మల్లి కార్జున తెలియజేసారు. ఈ కార్య క్రమంలో డిఆర్వో శ్రీనివాస మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాఫీ తోటలు ఏకీకరణపై సమగ్ర సర్వే చేయండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

విశాలాంధ్ర - పాడేరు : కాఫీ తోటల ఏకీకరణపై సమగ్రమైన సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ ఆదేశించారు. కాఫీ రైతులకు ఎకరాకు 900 కాఫీ మొక్కలను గతంలో పంపిణీ చేసి నాటించడం జరిగిందని అన్నారు. ఎకరా భూమిలో 650 మొక్కలకు తక్కువ ఉన్న తోటల్లో సర్వే చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. కాఫీ తోటలు పునరు ద్ధరణకు చర్యలు చేపడతా మన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో 11 మండలా ఉద్యానవన అధికారులు, కాఫీ కన్సల్టెంట్లు, లైజాన్ వర్కర్లు, కాఫీ బోర్డు అధికారులతో కాఫీ కన్సాలిడేషన్పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ రైతులు ఆదాయం పెరిగే విధంగా కాఫీ తోటలు పునరుద్ధరణ జరగాలన్నారు. లైజాన్ వర్కర్ల పరిధిలో 75 నుండి 100 ఎకరాలలో, రైతుల సమక్షంలో కాఫీ తోటల్లో పర్యటించి సర్వేచేయాలని సర్వే నమూనా పత్రాలను లైజాన్ వర్కర్లకు అందజేసారు. సర్వే ఏవిధంగా చేయాలో వివరించారు. 70 వేల మందికి అటవీ హక్కుపత్రాలు పంపిణీ చేసామన్నారు. ప్రభుత్వం రైతు భరోసా అందిస్తోందని ఆయా డబ్బును కాఫీ తోటల అభివృద్ధికి పెట్టుబడిగా ఉపయోగించుకోవాలని రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేసారు. ప్రభుత్వం రూ.13500లు రైతు భరోసాగా అందిస్తోదని దానిని వ్యవ సాయం, ఉద్యాన వన పెట్టుబడులకు వినియోగించుకోవాలన్నారు. ఈనెల 20 వతేదీన ఆర్. వి.నగర్ కాఫీ సాగుపై శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఉద్యాన వన అధికారులు విధిగా హాజరు కావాలని అన్నారు.52 నర్సరీలలో కాఫీ మొక్కలు పెంపకం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ మాట్లాడుతూ 52 నర్సరీలలో కాఫీ మొక్కలు పెంచుతున్నామన్నారు. ఈ ఏడాది మరో 16 వేల ఎకరాలలో కాఫీ తోటల విస్తరణకు చర్యలు చేపట్టామన్నారు. పాత కాఫీ తోటలో పొదలు తొలగింపు, ప్రూనింగ్ పనులు చేసేలా కాఫీ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి(పిటిజి) ఎం.వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు డి డి జయంతి ఘోష్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, ఐటిడిఏ పి హెచ్ ఓ ఎస్. అశోక్, ఎస్ ఎల్ ఓ విష్ణు, ఉద్యాన వన అధికారులు, లైజాన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జోసెఫ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : ఉమ్మడి విశాఖ జిల్లాల విజిలెన్స్ అండ్ మోని టరింగ్ ఎస్సీ ఎస్టీ కమిటీ నెంబర్ బోనెల ఏసు జోసెఫ్ జన్మదిన వేడుకలు, పెందుర్తి ప్రభుత్వ బాలికల వసతి గృహంలో కమిటీ బృంద సభ్యులు ఘనంగా నిర్వహించారు. బాలికల సమక్షంలో జోసఫ్ కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ: తాను నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న బాలికలకు మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మోనిటరింగ్ కమిటీ బృంద సభ్యులు ఆంధ్ర యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సుబ్బారాయుడు, దుంబారు రామారావు, గొల్ల ఈశ్వర్ రావు, రాంబాబు, యాదగిరి పాల్గొన్నారు.

విశాఖ ఉక్కులో ఓబీసీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్‌లో సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు బి.అప్పారావు బుధవారం స్టోర్స్ జంక్షన్‌లో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో సుమారుగా 6000 మంది ఓబీసీ ఉద్యోగులు ఉన్నారని గతంలో 3500 మంది మాత్రమే తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారని మిగిలి ఉన్న ఉద్యో గులు ఓబీసీ సభ్యులు తమకు ఓసిబి సభ్యత్వాన్ని నమోదు చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్ నమోదు కార్యక్రమం మార్చి చివరి వరకు కొనసాగుతుందని ప్రతి డిపార్ట్ మెంట్ కి ఒక బాధ్యులను కేటాయించామని వారి వద్ద నుండి పారం తీసుకొని సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కోశాధికారి ఉండవెల్లి శ్రీనివాసరావు, వంగపండు సింహాచలం, గోవిందా, నర్సింగరావు, కొయ్యడ శ్రీనివాసరావు దొమ్మేట అప్పారావు, గెద్దాడ అప్పలరాజు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవలను సద్వి నియోగం చేసుకోండి

విశాలాంధ్ర - అనంతగిరి : అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం, పినకోట పంచాయతీ కేంద్రంలో జరుగుతున్న డెక్కజడుపులు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని అరకువాలీ ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జంపరంగి అశ్వాద్ధామ పరిశీలించారు.అనంతరం రైతులతో పినకోట పంచాయతీ సర్పంచ్ శిరగం గణేష్,పినకోట పశుగణన కేంద్రం జూనియర్ వెట్నారి ఆఫీసర్ జి.వి సుధా వాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు చేపట్టిన ఉచిత గాలికుంటు, డెక్క జడుపులు వ్యాధి టీకా కార్యక్రమాన్ని గిరిజన రైతులందరూ సద్వినియోగ వరచుకొని వారి వద్ద ఉన్న నాలుగు నెలల వయసు దాటిన ప్రతి పశువులకు టీకాలు ఇవ్వాలని చెప్పారు. అలాగే పశు సంచార ఆరోగ్య సేవలు గురించి వివరించి రైతులకు అత్యవసరమైనచో 1962 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తమ పశువులకు అనారోగ్యమైనచో తెలియ జేయాలని వివరించారు. పినకోట జూనియర్ వెట్నారి ఆఫీసర్ జి. వి సుధవాణి మాట్లాడుతూ...జీనబాదు, పినకోట,పెదకోట, కివర్ల పంచాయతీలో ఇప్పటివరకు పలు మారుమూల గ్రామాల్లో సుమారుగా రెండు వేలకు పైగా పశు వులకు గాలి కుంటు, డెక్క జడుపు వ్యాధి టీకాలు వేసినట్లు తెలియజేశారు.

సిఎస్‌రావు మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర - విశాఖ : రిటైర్డ్ ఐ.ఇ.ఎస్. అధికారి, ప్రజా స్పందన అధ్యక్షుడు సి.ఎస్. రావు (93) (చాగంటి సుందర రావు) మృతికి సీపీఐ విశాఖ జిల్లా సమితి సంతాపం ప్రకటించింది. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి, కార్య వర్గ సభ్యులు చలసాని రాఘవేంద్రరావు, మాజీ శాసన సభ్యులు మానం ఆంజనేయులు లు సి ఎస్ రావు మృతి పట్ల సంతాపం తెలిపారు. సి ఎస్ రావు విశాఖపట్నం సెంట్రల్ జైల్ స్థలం (ప్రస్తుత వై ఎస్ ఆర్ పార్కు) పరిరక్షణకు విశేష కృషి చేశారని కొనియాడారు. సి ఎస్ రావు మృతి విశాఖకు తీరని లోటని పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధికి అహర్నిశలు తపించిన వ్యక్తుల్లో సి ఎస్ రావు ఒక్కరని కొనియాడారు. ఆయన మృతి విశాఖ అభివృద్ధి కి తీరని లోటని పేర్కొన్నారు.

ఏప్రిల్ 1 నుండి సంప్రదాయ దుస్తులు తప్పనిసరి

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిత్య కళ్యాణోత్సవానికి పాల్గొనే భక్తులు ఏప్రిల్ 1 నుండి సంప్రదాయ దుస్తులు ధరంచాలి. వచ్చే నెల 1వ తేదీ నుంచి స్వామి వారి నిత్య కళ్యాణోత్సవంలో పాల్గొనే పురుషులు పంచె, కుర్తా. మహిళలు చీర, చుడీదార్ ధరించిన వారిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తామన్నారు. భక్తులు ఈ విషయాన్ని గుర్తించాలని ఈవో త్రినాథరావు, ప్రధాన అర్చకులు జి. శ్రీనివాసాచార్యులు పేర్కొన్నారు.ఈ ఆచారం వెనక ఉన్న పరమార్థాన్ని తెలుసుకుందాం. పురుషులు నడుము పైభాగాన వస్త్రాన్ని ధరించకుండా ఆలయంలోని విగ్రహం దగ్గరకి వెళ్లి ఆ స్వామి కృప తమకి కలగాలని ప్రార్థిస్తారు. దాని ఫలితంగా వాళ్ల మనసు పవిత్రమై ప్రశాంతత కలుగుతుంది. దైవం తమకి తోడుగా వున్నాడనే మానసిక భావన వాళ్లకి ఎంతో శక్తిని కలిగిస్తుంది. అదేవిధంగా ఉగాది నుండి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు కంకణ ధారణ ప్రారంభిస్తామని వైదిక పెద్దలు పేర్కొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి అయ్యన్న

విశాలాంధ్ర - నాతవరం : మండలంలో చమ్మచింత గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిపి కాశపు నూకరాజు తృతీయ పుత్రుడు వివాహ రిసెప్షన్‌కు మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందును స్వీకరించి టిడిపి నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపిపిలు పారుపల్లి కొండబాబు, సింగంపల్లి సన్యాసిదేముడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, టిడిపి నాయకులు అప్పన్న విజయ్, శివలంక మరిణేశ్వరరావు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - యలమంచిలి : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభ మయ్యాయి. బుధవారం నాడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ప్రథమ సంవత్సరం విద్యా ర్థులకు పరీక్ష నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుంచే విద్యా ర్థులకు కేటాయించిన పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.కాగా గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలుగు పరీక్ష నిర్వహించనున్నారు.

నిర్వాహకులు వాలీబాల్ పోటీల నిర్వహణ

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో కవగుంట పంచాయతీ బుడ్డిబంధ గ్రామంలో శ్రీ గ్రామదేవత పట్టాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వాహకులు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 12 గ్రామాలకు చెందిన వాలీబాల్ టీములు హాజరయ్యాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులను సర్పంచ్ దాసరి సూర్యకుమార్ వరహాలు చేతుల మీదుగా అందజేశారు. ప్రథమ బహుమతి గుమ్మళ్ళలపాడు, ద్వితీయ బహుమతి ఒంద్రు వీధి, తృతీయ బహుమతి చినపాచిల గ్రామాలు దక్కించు కున్నాయి. అలాగే మహిళలచే కోలాటం, అన్న సమారాధన, కార్యక్రమాలను నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రబ్బా సోమేశ్ ధర, సోమ్ దొర, లోవరాజు, దేవుళ్ళు , సీరా గోసంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి కుక్క దాడిలో 30 మందికి గాయాలు

విశాలాంధ్ర - చోడవరం : పిచ్చి కుక్క దాడి లో సుమారు 30 మందికి పైగా గాయ పడినట్లు చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఎల్.వినయ్ కుమార్ తెలిపారు. దిబ్బిడి, బుచ్చయ్యపేటకు చెందిన వీరిలో కొందర్ని 108 వాహనంలో తీసుకుని రాగా మరి కొందర్ని ప్రైవేట్ వాహనాల్లో తీసుకువచ్చారు. పిచ్చి కుక్క దాడిలో గాయపడిన వారిలో పి.హేమంత్, రవి, ఎన్.సూరమ్మ, డి.గంగతల్లి, టి.లక్ష్మి, ఎం.పద్మ, సూరిదేముడు, అప్పారావు, హరీష్, మాలిబాబు తదితరులు వున్నారు. సకాలంలో వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. 48 గంటలు వైద్య పర్యవేక్షణలో ఉండాలన్నారు. మెరుగైన వైద్యం అందించి, తిరిగి ఇంటికి పంపించారు. వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో వుంచారు.

సకాలంలో లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు అందించాల్సిందే

విశాలాంధ్ర బ్యూరో - ఏఎస్ఆర్ జిల్లా : లబ్ధి దారులందరికీ సకాలంలో నిత్యావసర వస్తువులు అందించాల్సిందేనని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ డీలర్లను, జీసీసీ మేనేజర్లను ఆదేశించారు. బుధ వారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాలు, జిసిసి మేనేజర్లు, డి.ఆర్. డిపోల డీలర్లతో నిర్వహించిన సమీక్షలో కలక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రా లకు, మధ్యాహ్న బోజన పథకానికి, గిరిజన లబ్దిదారులకు సకాలంలో సరుకులు అందేలా అన్ని చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు వాహనాలు, అదనపు హమాలీలు ఏర్పాటు చేసుకో వాలని ఆదేశించారు. మొద టి స్టేజ్ వద్ద సరుకులు సకాలంలో చేరే విధంగా చూస్తానని, అక్కడి నుండి రెండు, మూడు రోజులలోగా ఎం.ఎల్.ఎస్ పాయింట్లకు అక్కిడి నుండి డీలర్లకు చేరాలని, డీలర్లు వెంట వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు.

హమాలీలకు భీమా : బ్యాం కర్లతో మాట్లాడి హమా లీలందరికీ ప్రధానమంత్రి భీమా పథ కంలో చేర్పించాలని, తద్వారా వారి కుటుంభాలకు ఆసరా కల్పిం చాలని సూచించారు. ఈ సమా వేశంలో జిల్లా పౌర సరఫరాల అధి కారి ఆర్. శివప్రసాద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్, జిసిసి డివిజినల్ మేనేజర్లు పార్వతమ్మ, సింహాచలం ఉన్నారు.

క్షయ నివారణ విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గూడ, బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లా క్షయ నివారణ వైద్య అధికారి టి విశ్వేశ్వర నాయుడు స్కూల్ పిల్లలకు క్షయ నివారణ గురించి బుధవారం అవగాహన కల్పించారు. కొంతిలి హెల్త్ క్లినిక్ సెంటర్ లో రికార్డ్స్ తనిఖీ చేసి టీవీ మందులు వాడుతున్నటువంటి వ్యాధిగ్రస్తులకు మందులు ఏ విధంగా వాడుతు న్నారు అడిగి తెలుసుకు న్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు వారాలకి మించి దగ్గు, దగ్గుతో పాటు కఫం పడటం, రాత్రిపూట జ్వరం రావడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు ఉంటే కఫం, పరీక్షలు చేయించుకో వాలని విద్యార్థులకు ఆయన సూచించారు.మీ గ్రామాలలో వెళ్ళినప్పుడు మీ తల్లిదండ్రులతో పాటు చుట్టుపక్కల ఉన్నటువంటి వారిని కూడా క్షయ నివారణ గురించి తెలియజేయాలని అన్నారు. ప్రతి నెల మందులు క్రమం తప్పకుండా మందులు వాడాలని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టీవీ సూపర్వైజర్ సదానందం, ఎంఎల్ హెచ్‌పి ఒస్వప్న, ఆశా కార్యకర్తలు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణం నడుమ బుధవారం నుండి ప్రారంభమయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. ఇంటర్మీడియట్ మొదటి రోజు పరీక్షలు 171 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 33 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ సూరిబాబు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, పోస్ట్ మెట్రిక్ బాలికల కళాశాల, కొయ్యూరు కేజీబీవీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొయ్యూరు పోలీసులు తగు భద్రతా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు తో పాటు కొయ్యూరు ఎస్సై రాజారావు ఆధ్వర్యంలో సిబ్బంది పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కళాశాల ఆవరణలో సచివాలయ సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మొత్తం మీద మొదటి రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణ నడుమ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముగిసాయి.

భావనాఋషి కళ్యాణ రాట మహోత్సవం

విశాలాంధ్ర - అచ్యుతాపురం : పద్మశాలీ చేనేత కార్మికుల ఆరాధ్య దైవమైన శ్రీ భద్రావతి సమేత భావన్నారాయణ స్వామివార్ల కళ్యాణ రాత మహోత్సవం దుప్పితూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం భావనాఋషి దేవస్థాన ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో సర్పంచ్ దేశంశెట్టి శంకర్రావు, ఎంపిటిసి ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి చేతుల మీదుగా శుభముహూర్తాన రాత వేసారు. మార్చ్ 22 బుదవారం పత్రి పూజలు, 23వ తేదీన కళ్యాణం చేపట్టనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మెన్ మాడెం సూరి అప్పారావు తెలిపారు. కళ్యాణం రోజు బారీ అన్న సమారాధనలో భక్తులంతా విచ్చేసి తీర్ధ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా చేనేత సంఘం చైర్మెన్ మాడెం నూకరత్నం కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ దేశంశెట్టి ఈశ్వర్రావు, శేశెట్టి రాంబాబు, మాడెం ఈశ్వర్రావు, పచ్చారపు గోవిందరావు, గ్రామ సంఘం మేనేజర్ మాడెం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసులో సామాగ్రి జప్తుకు కోర్టు ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో గల అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసులో సామాగ్రి జప్తుకు కోర్టు ఆదేశాలు ఇచ్చిందని మాటూరు గ్రామానికి చెందిన పప్పు సత్యనారాయణ తెలిపారు. బుధవారం కోర్టు సిబ్బందితో కలిసి సామాగ్రి జప్తుకు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీస్‌కి వెళ్ళగా అక్కడ అధికారులు, సిబ్బంది తమను అడ్డుకున్నారని ఆయన తెలిపారు. మాటూరు గ్రామంలో గల తన బిల్డింగును 1994 లో సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన ఎస్సి బాయ్స్ హాస్టల్ కు అద్దెకి ఇచ్చినట్లు తెలిపారు. కొంతకాలం తర్వాత స్పెషల్ హాస్టల్ కొరకు కొన్ని గదులు కావాలంటే నిర్మించి ఇచ్చినట్లు సత్యనారాయణ తెలిపారు. అకస్మాత్తుగా 2005లో నా బిల్డింగ్ కాళీ చేసి వేరే బిల్డింగ్ లోకి హాస్టల్ ను తరలించారని తెలిపారు. హాస్టల్ ఖాళీ చేసే సమయంలో బిల్డింగు, ఫర్నిచర్, ఎలక్ట్రికల్ సిస్టం ధ్వంసం చేశారని తెలిపారు. నష్ట పరిహారం కోసం అనేకమార్లు అధికారులను సంప్రదించిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. దీంతో నష్టపహారం కోసం 2006లో కోర్టును ఆశ్రయించగా 13 సంవత్సరాల తర్వాత 2018 లో నష్టపరిహారం చెల్లించవలసిందిగా కోర్టు సోషల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించిందని తెలిపారు. అయినప్పటికీ అధికారులు కోర్టు ఉత్తర్వులను బేకాతరు చేస్తూ పరిహారం చెల్లించలేదు. దీంతో మళ్లీ 2020 నా కోర్టును ఆశ్రయించగా పట్నంలో గల అసిస్టెంట్ సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఫర్నిచర్ ను జప్తు చేసుకోవాలని ఈనెల 15న కోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో జప్తు చేసుకోవడానికి కోర్టు సిబ్బందితో కలిసి వెళ్లినట్లు సత్యనారాయణ తెలిపారు. కాగా జప్తు చేయడానికి వీల్లేదంటూ సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, ఏ. ఎస్ డబ్ల్యూ ఓ.సత్యవతి, అక్కడున్న సిబ్బంది తమను అడ్డుకు న్నారని తెలిపారు. జరిగిన సంఘటనపై మళ్లీ కోర్టు దృష్టికి తీసుకెళ్తామని సత్యనారాయణ తెలిపారు.

పంచాయతీ అభివృద్ధికి సహకరించిన వారికి అభినందనలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పంచాయతీ అభివృద్ధికి సహకరించిన వారికి ఉపసర్పంచ్ భర్త జగతా శ్రీను అభినందనలు తెలిపారు. రాజుగారిబీడులో రూ.33.60 లక్షలతో అభివృద్ధి పనులు చేసేందుకు పంచాయతీ తీర్మానం చేసింది. అభివృద్ధికి తాము సహకరిస్తామంటూ రాజుగారిబీడులో నివాసం ఉంటున్న 14మంది పెద్దలు ముందు కొచ్చి అభివృద్ధి పనులు చేసేందుకు రూ.6లక్షలు సమకూర్చి జగతా శ్రీనుకు అందజేశారు. అభివృద్ధి పనులు అనంతరం బిల్లులు రావడంతో అభివృద్ధికి సహకరించిన వారికి తిరిగి రూ.6లక్షలు అందజేశారు. అంతేగాక అభివృద్ధికి సహకరించిన వారందరిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగతా శ్రీను మాట్లాడుతూ పట్టణంలో ఏప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ఆప్రాంతం వారంతా అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే పాయకరావుపేటను అభివృద్ధిలో ముందుకు నడపొచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వాడపల్లి కృష్ణంరాజు, గూటూరు కొండలరావు, ఇందుకూరి సాంబమూర్తి రాజు, మంతెన వెంకట సుబ్బరాజు, జగతా వీర వెంకట అప్పారావు, మొగలపల్లి గుప్త, సుర్ల రాము, గణసాల వెంకటేశ్వరరావు, బొల్లం శివాజీ, ఏలూరి ప్రసాద్, చిట్టిబాబు, శ్రీను పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో టీబి వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో,బోయపాలెం,లోడగలవానిపాలేం గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రధానమంత్రి టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బోయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కోరాడ శైలజ మాట్లాడుతూ దగ్గు విపరీతంగా వచ్చిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, బోయపాలెం స్కూల్ ప్రధానోపాధ్యాయులు వై వి రావు, టీబి ఆరోగ్య పరిరక్షణ రమణ, సి హెచ్ ఓ ఎన్.సాయి గౌతమి, టీబీ ట్రీట్మెంట్ ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్. సురేష్ కుమార్, అరుణ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. లోడగలవారిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో డా:. శాహనజ్ . హెల్త్ సూపర్వైజర్ ఐ.గోవింద రావు.సెక్రటరీ అనురాధ సి.హెచ్‌ఓ అరుణ. హెల్త్ అసిస్టెంట్ తారకేష్ ఆశా కార్యకర్తలు మంగ. పాపయమ్మ పాల్గొన్నారు.

నూరు శాతం ఇంటి పన్నుల వసూలుకు చర్యలు : డిపిఓ శిరీషరాణి



విశాలాంధ్ర - కే కోటపాడు : ఈనెలాఖరులోగా జిల్లాలో నూరు శాతం ఇంటి పన్నుల వసూలు జరగాలని కార్యదర్శులకు ఉత్తర్వులు జారీ చేశామని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. పంచాయతీలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుం టున్నామని గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ లను ఆధునికరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎంపిక చేసిన కొన్ని గ్రామాలను ఏప్రిల్ 30వ తేదీలోగా అందంగా తయారు చేసేందుకు ఆయా గ్రామాల్లో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కే కోటపాడు మండలంలో 32 పంచాయతీలకు గాను 12 గ్రామాలను సుందర గ్రామాలుగా ఎంపిక చేసామన్నారు. అనంతరం మేడిచర్ల కే కోటపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులను , మంచి నీటి కోనేరు ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఆమె వెంట ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

రజకుల స్థితిగతులన అధ్యాయన కమిటీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం : ఆంధ్రప్రదేశ్ లో ఉన్న రజకుల స్థితిగతులను అధ్యాయన ము చేయుటకు ఒక కమిటీని నియమించివలసిందిగా కోరుచు బుధవారం తాడేపల్లిలో మంత్రి వర్యులు వేణుగోపాల్ కృష్ణ ని కలిసి మెమోరాండం ఇచ్చిన 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య, వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

762 వ రోజుకు విశాఖ ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు శుక్రవారం చేరుకున్నాయి. డబ్ల్యూ. ఆర్.ఎం 1, 2 కార్మికులు కూర్చున్న దీక్షాలో పాల్గొన్నారు. శిబిరాన్ని ఉద్దేశించి పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ మరియు నాయకులు జె.రామక్రిష్ణ, పరంధామయ్య లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ను అమ్మాలన్న దుర్మార్గపు ఆలోచనలు మానుకోవాలని లేకపోతే పోరాటాల ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి గట్టి గుణ పాఠం చెబుతామని అన్నారు. ప్రజల సంపదైన విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం రాష్ట్ర, దేశ వ్యాప్త ఉద్యమాలకు ఇక్కడ కార్మికులతో పాటు ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయన్నారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయ లేని కేంద్రానికి ఉన్న పరిశ్రమలను అమ్మే హక్కు ఎక్కడిదనిప్రశ్నించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్ శక్తులకు కట్టబెడితే చూస్తూ ఊరుకోమని అంటూ, జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో నైనా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపుతున్నట్లు కేంద్రం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు దేశవ్యాప్తంగా ఈపీఎస్ 95 పెన్షన్ దారులు తలపెట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు మన దీక్షా శిబిరంలో స్థానిక ఈపీఎస్ 95 పెన్షన్ దారులు రిటైర్డ్ ఉద్యోగి అప్పారావు గారి ఆధ్వర్యంలో పాల్గొని తమ సంఘీభావం మనకు కూడా తెలియజేశారు. డిపార్ట్ మెంట్ నాయకులు ఎమ్.డి.బాషా, మురళీ, తిరుపతి రాజు, ఐ.వి.అప్పారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బుధవారం నుండి జరుగుతున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని పరీక్షా కేంద్రాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులుల్లో భాగంగా త్రాగునీరు, విద్యుత్,వెలుతురు, ఫ్యాన్లు, వైద్య సేవలు, మరుగుదొడ్లు మొదలైన సౌకర్యాలు కల్పించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్ పర్సన్ కేసలి అప్పారావు మరియు సభ్యులు గొండు సీతారాం తెలిపారు, బుధవారం ఉదయం పరీక్షలు ప్రారంభానికి మునుపు నగరంలోని సీతమ్మపేటలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటుచేసిన వసతులను ఇంటర్మీడియట్ ఆర్ఐఓతో కలసి కమిషన్ ఛైర్మన్ సభ్యులు పరిశీలించారు. అనంతరం అప్పారావు, సీతారాంలు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి విద్యార్థులు ట్రాఫిక్ సమస్యలుతో సతమతమోతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని దీని వల్ల విద్యార్థులు పరీక్షలు వ్రాసే అవకాశం కోల్పోయే ప్రమాదముందని అన్నారు, ఇటు వంటివి పునరావృతం కాకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని పోలీస్, రవాణా శాఖ అధికారులుకు కమిషన్ ఆదేశాలు జారీచేస్తోందని అన్నారు, అలాగే పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు,ప్రతీ పరీక్షా కేంద్రంలో వైద్య సేవలు అందించడానికి తగిన సిబ్బందిని నియమించాలని, అత్యవసర మందులను, మెడికల్ కిట్లు అందు బాటులో ఉంచాలని సూచించారు, అనుమతి లేనిదే ఇతరులను పరీక్షా కేంద్రాల లోపలకు ప్రవేశింపనివ్వొద్దని అన్నారు,మహిళా సంరక్షణ కార్యదర్శులు,పోలీసు సిబ్బంది నిర్విరామ పర్యవేక్షణ చేయాలని సూచించారు, విద్యార్థుల నుండి గాని వారి తల్లిదండ్రుల నుండి గాని ఎటువంటి ఫిర్యాదులు అందినా తక్షణమే ఇంటర్మీడియట్ అధికారులుతో పాటు కమిషన్ తరపున చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ పర్యటనలో ఆర్ ఐ ఒ పి. ఉమారాణి, మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నీరుకొండ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరంరం ఏర్పాటు

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలం వాలాబు పంచాయితీలో సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి బుజ్జి ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ ఆసుపత్రి ప్రోత్సాహం ,రాపేటి రామకొండల రావు మాస్టారు సహకారం తో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు వైద్య సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు ప్రయివేటు వైద్య సంస్థలు, ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోగులుకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పోడెల వెంకట లక్ష్మి బుజ్జి, పోడెల బుజ్జి, పోడెల జగన్నాధం దొర,పోడెల చిన్నబ్బాయి, కిమిడి అర్జునరావు, చలుగు వరహాలనాయుడు, గుల్లి శ్రీరామ దొర. తేడా చిన్న, దేవరాపల్లి పైలా యువసేన అధ్యక్షులు గద్రిడ్డి కొండలరావు, వారాధి అప్పారావు,పాడెల జనార్ధన్ దొర తదితరులు పాల్గొన్నారు.

రమణపై కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో మేడివాడ పంచాయతీ అప్పలాం పాలెం గ్రామానికి చెందిన మడక సింహాద్రి నాయుడును తన అన్న రమణ ట్రాక్టర్ తో గుద్ది హతమార్చే యత్నం తెలిసిందే అయితే ఈ ఘటనపై రమణను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామని రావికమతం ఎస్ఐ ఉమామహేశ్వరరావు బుధవారం తెలిపారు.

ఎంపీపీ గెద్దాడ పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - దేవీపట్నం : రంపచోడవరం మండలం గెద్దాడ ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆమె పిహెచ్‌సి రికార్డ్స్ లను పరిశీలించారు. డాక్టర్లతో ఆమె మాట్లాడతూ ఆసుపత్రిలో వైద్యానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సరైన వైద్యం అందేలా చూసుకోవాలని,అలాగే గర్భిణి స్త్రీలను 15రోజులు ముందుగా ఆసుపత్రిలో చేర్పించేలా చూడాలని, వాళ్ళకి అన్ని వసతులు కల్పించాలని, కాకవాడ గండి మరియు సుదూర ప్రాంతాల ప్రజలు ఆదివారం రంపచోడవరం సంతకు వస్తూ మార్గమధ్యలోని ఈ ఆసుపత్రికి వారి అనారోగ్య సమస్యల కోసం వస్తుంటారు. కాబట్టి ఆదివారమైనా ఆసుపత్రి సిబ్బంది విడతలవారీగా అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు సూచించడం జరిగింది. రక్త నమూనాలను వెంటనే పరీక్షించి రోగులకు వారి ఆరోగ్య స్థితిగతుల గూర్చి తెలియజేయాలని సూచించారు. నిర్ణీత సమయములో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించాలని, ఆసుపత్రి ఛైర్మన్ హెూదాలో నేను పదవి చేపట్టి ఇప్పటికి 18 నెలల కాలమైనా ఒక్కటంటే ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడం శోచనీయమని ఆమె అన్నారు.మన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వములో మన గౌరవ ముఖ్యమంత్రి గారు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని జబ్బులను చేర్చడం, నాడు నేడు, అతి త్వరలో ప్రారంభం కానున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రజలందరూ ఆ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణ చాలా బాగుందని ఆమె వైద్యాధికారులను ప్రశంసించారు. ఆమెతో పాటు ఎంపీటీసీ వంశి కుంజం,మాజీ ఎంపీపీ అరగాటి సత్యనారాయణ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు పత్రి గంగరాజు,పాల ప్రసాద్ ఉన్నారు.

జాతీయ స్థాయి నీట్ పిజి సెట్‌లో అపర్ణకు 738 ర్యాంక్

విశాలాంధ్ర - నాతవరం : అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఎ.శరభవరం గ్రామానికి చెందిన చెబోలు రాంబాబు, సరోజినీ దంపతుల కుమార్తె చెబోలు అపర్ణ జాతీయ స్థాయిలో నీట్ పిజి సెట్‌లో 738వ ర్యాంక్ సాధించింది. ఇందులో 800 మార్కులకు గాను 635 మార్కులు సాధించిన అపర్ణ జాతీయ స్థాయిలో నిర్వహించిన పీజీ సెట్‌లో 738 ఘనత సాధించింది. ఈ అపర్ణ వైసీపీ మండల సోషల్ మీడియా కోకన్వీనర్ కర్రి వెంకటరమణకు సోయాన మేనకోడలు. నీట్ పీజీ సెట్ ఫలితాల్లో ర్యాంకు సాధించిన అపర్ణను ప్రత్యేకంగా మండల సోషల్ మీడియా కో-కన్వీనర్ కర్రి వెంకటరమణ అభినందించారు.

పరుగు పందెంలో సాయి గణపతి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - ఆనందపురం : గిడిజాల సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి ఈశ్వర్ వర్ధన్ 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్యం పథకం సాధించారు ఇటీవల హైదరాబాద్‌లో ఆల్ ఇండియా సౌత్ జోన్ పాలిటెక్నిక్ కళాశాల స్పోర్ట్స్ మీట్లో విద్యార్థి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు విద్యార్థిని బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ వెంకట్ రాజు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

నేటి నుంచి గాదిరాజు ప్యాలెస్‌లో ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ ఎక్స్ పో

విశాలాంధ్ర - విశాఖ సిటీ : గురువారం నుంచి మూడు రోజులపాటున ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ ఎక్స్‌పోను గాదిరాజు ప్యాలస్ లో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు చెప్పారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ ఎక్స్ పో కి దేశం నలుమూలల సుమారు 10,000 మంది సందర్శకులు హాజర వుతారన్నారు. సంబంధించిన 5000 యూనిట్లు ప్రదర్శించనున్నారు. రూ.40 పైబడే పారిశ్రామిక ఆటోమేషన్, మెషిన్ టేరింగ్లు, స్విచ్ వెల్డింగ్ పరికరాలు, టూల్స్, టూల్స్, వంటి ఉత్పత్తులను మరియు కట్టింగ్ సైంటిఫిక్ పరికరాలు, ల్యాబ్ పరికరాలు, ఇంజనీరింగ్ మెటీరియల్స్ మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్రొడక్ట్స్, ప్రొడక్ట్స్, మెయింటనెన్స్ ప్రొడక్ట్స్ మరియు మరెన్నో రకాల ఉత్పత్తులను దేశం ముంబాయి, బెంగళూరు, చెన్నై, న్యూఢిల్లీ, కతా, నాగపూర్ నగరాలల నుంచి వచ్చిన 100 అంతేకాక అంతర్జాతీయ ప్రముఖ సంస్థల ఈ ప్రదర్శనలో ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. వేదికపైన సరఫరాదారులు, తయారీదారులు మరియు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, స్టాకిస్టులు మధ్యన బి టు బి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. 17వ తేదీ వరకు జరగనున్న ఎక్స్పో నగరంలో నూతన అవకాశాలకు తెరతీస్తుందని తెలిపారు.

ప్లాంటేషన్ పనులు సకాలంలో పూర్తి చేయండి

జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగర సుందరీకరణ పనులలో భాగంగా ప్లాంటేషన్ పనులు సకాలంలో పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అర్బన్ గ్రీన్ కార్పోరేషన్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన జి-20 సదస్సుకు జరుగుతున్న సుందరీకరణ పనుల పరిశీలనలో భాగంగా అప్పుఘర్ నుండి చేపలుప్పాడ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న సుందరీకరణ పనులు దాదాపు 80 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు పనులు, సెంట్రల్ మీడియాకు రంగులు వేసి పూర్తి చేయాలని, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రోడ్డు సెంట్రల్ మీడియంలో ప్లాంటేషన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అర్బన్ గ్రీన్ కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు సంతృప్తి నిచ్చాయని, ఇంకా మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన, వ్యర్థాలు వేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, డిసిపి పద్మజ, ప్రజారోగ్య విభాగపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 292 మంది హాజరు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి స్థానిక గురుకుల కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 305 మంది విద్యార్థులకు 292 మంది హాజరయ్యారని, 13 మంది హాజరు కాలేదని కళాశాల ప్రిన్సిపాల్ విజయ మోహన్ తెలిపారు. మొత్తం విద్యార్థులలో 148 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాల వారని, 116 మంది గురుకుల కళాశాలకు చెందిన వారని, 24 మంది హై స్కూల్ ప్లస్‌కు చెందిన వారని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారి బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

ప్రతి జాబ్ కార్డుకు 100 రోజుల పని దినాలు పూర్తి చేయాలి

డ్వామా పిడి రమేష్ రామన్

విశాలాంధ్ర - హుకుంపేట : ఉపాధిపని దినాల్లో ప్రతి జాబ్ కార్డుకు 100 రోజులు పూర్తి చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని డ్వామా పీడీ రమేష్ రామన్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓ, ఈసీలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మార్చి 31వ తేది లోగా పని ప్రతి ఒక జాబ్ కార్డు కి వంద రోజులు పని దినాలు, సిబ్బందికి అందించే విధంగా లక్ష్యం పెట్టుకోవాలని ఆయన కోరారు. కూలీ పనుల్లో అవకతవకలు జరిగిన, సిబ్బంది క్షేత్ర స్థాయికి వెళ్లి పనులు పరిశీలించకపోయిన, ఎవరి పైనైన ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, ఏపీ ఓ మూర్తి, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

పట్టభద్రుల తీర్పు ప్రజాస్వామ్య వైపే

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పట్టబదుల తీర్పు ప్రజాస్వామ్యం వైపే ఉంటుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి నజీర్ అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల చూపు ప్రజాస్వామ్యం వైపు అని ప్రజలు నిరూపించబోతున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడం కోసం ఎన్ని అరాజకాలు చేయాలో వైసిపి అన్నీ చేసిందన్నారు. సేవా భావంతో నియమిస్తున్నామని వాలంటీర్ వ్యవస్థ తో చేయిస్తోంది ఏంటన్నారు. పంచాయతీ ఎలక్షన్ల నుంచి ఎమ్మెల్సీ ఎలక్షన్ల వరకూ వాలంటీర్లను బ్రోకర్లుగా వాడుకున్నారని, గురువారం జరిగే కౌంటింగ్‌లో ఓటర్లు ఖచ్చితమైన తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. గెలపునకు దగ్గరలో టిడిపి బలపరిచిన అభ్యర్ధే వుంటారన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలతో రాక్షసపాలన అంతం కాబోతోందన్నారు. దొంగ ఓట్లు సృష్టించడం, డబ్బుప్రభావంతో గెలవాలనుకోవడం దుర్మార్గం అని నజీర్ మండిపడ్డారు.

సామాజిక ఉద్యమకారులు సిఎస్ రావు ఇక లేరు...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సి.యస్. రావు (93) (చాగంటి సుందర రావు), రిటైర్డ్ ఐ.ఇ.యస్ అధికారి, ప్రజా స్పందన అసోసి యేషన్ అధ్యక్షులు బుధవారం తెల్లవారు ఝామున నిద్రలోనే తుది శ్వాస విడిచారు. ఆయన గత ఆరు సంవత్సరాలుగా నరాల బలహీ నతతో బాధ పడ్డారు. ద్వారకా నగర్ ఐదో లైన్‌లో ఆయన నివాసం వద్ద బుధవారం అనేకమంది ప్రముఖులు ప్రజాసంఘాల నేతలు ఆయన భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. విశాఖలో అనేక ప్రజా సమస్యలపై సిఎస్ రావు ఉద్యమించారు. ప్రజా స్పందన అనే ఒక వేదిక అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వాల పనితీరులపై ఎప్పటికప్పుడు గళం విప్పేవారు. అనేక సమస్యలపై న్యాయస్థానాలను ఆశ్రయించి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ఉద్యమించేవారు. ఆయన అభ్యుదయ వాది, సంఘ సేవకులు, మానవతావాది, ప్రజా సేవకులుగా పదవి విరమణ చేసిన తర్వాత విశాఖపట్నం ప్రజలకు సేవలందించారు. మురికివాడల ప్రాంతాల ప్రజల సమస్యలపై ప్రజా సంఘాలతో కలిసి శాంతియుత ఉద్యమాలు చేపట్టారు. విశాఖపట్నంలో గాంధీగా పేరుగాంచిన సిఎస్ రావు ప్రభుత్వ శాఖల పనితీరుపై ఎప్పటికప్పుడు గళం విప్పేవారు. పాత సెంట్రల్ జైల్ స్థలం ప్రైవేటీకరణ కాకుండా న్యాయస్థానంలో ప్రజాస్పందన తరుపున వాజ్యం వేసి పోరాడి పార్కు నిర్మాణంలో ఎంతగానో కృషి చేశారు. కాలుష్యానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో ఆయన న్యాయస్థానాలను ఆశ్రయించి ప్రజల సంపదను కాపాడే ప్రయత్నంలో సిఎస్ రావు చేసిన కృషిని విశాఖపట్నం ప్రజలు మరువలేరని చెప్పవచ్చు.

లయన్స్ క్యాన్సర్, జనరల్ హాస్పిటల్‌కు రూ.25 లక్షల విరాళం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : నగరంలోని లయన్స్ జనరల్ ఆసుపత్రికి లారెన్స్ ల్యాబ్ సంస్థ పాతిక లక్షలు రూపాయలు విరాళం అందజేసింది. ఈ మేరకు లారస్ ల్యాబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చావ సత్యనారాయణ రూ . 25 లక్షలు హైదరాబాద్ లో గల లారెస్ చారిటబుల్ ట్రస్ట్ నుండి సిఎస్ఆర్ కార్యకలాపాల క్రింద విశాఖపట్నం, సీతమ్మధారలో గల లయన్స్ క్యాన్సర్, జనరల్ హాస్పిటల్, లయన్స్ డిస్ట్రిక్ట్ 316 ఎ వారి ద్వారా నడప బడుతున్న ఈ హాస్పిటల్ కు క్యాన్సర్ ట్రీట్మెంట్ రీసెర్చ్ సెంటర్ కు వైద్య పరికరాలు కొనుగోలు, ఇతర అభివృద్ధి కార్యకలాపాలకు మరియు రోగులకు సహాయం నిమిత్తం ఈ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్యాన్సర్ జనరల్ హాస్పిటల్ మేనిజింగ్ ట్రస్టి ఆచార్య వి. ఉమామహేశ్వరరావు లారెస్ చారిటబుల్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియ జేశారు. దీనివలన రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి క్రృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియ జేశారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

జిల్లా వ్యాప్తంగా పరీక్ష రాసిన 13,275 మంది విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన సరే పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదు అనే నిబంధనతో విద్యార్థులు ముందుగానే ఆయే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లావ్యాప్తంగా రెగ్యులర్ విద్యార్థులు 11,125, ఒకేషనల్ విద్యార్థులు 2660 కి హాల్ టికెట్లు తీసుకోగా 510 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసు బందోబస్తు, అధికారుల పర్యవేక్షణతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఇలా ఉండగా విద్యార్థులను వారి తల్లిదండ్రులు అనుకున్న సమయాన్ని కంటే ముందుగానే ఆయే పరీక్షా కేంద్రాలకు తీసుకువచ్చారు.

బిపరీక్షలను కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పరిశీ లించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీటితో సహా అన్ని మౌలిక వసతులు ఉండాలని అధికారులను ఆదేశించారు. పరవాడ, అచ్యుతాపురంలలో జరుగుతున్న పరీక్షలను ఆయన తనిఖీ చేశారు. మౌలిక వసతుల కల్పనపై అక్కడి ప్రిన్సిపాల్‌లను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలను అనుసరించి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు.

1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ భారీగా అక్రమ నిర్మాణాలు

పట్టించుకోని పంచాయతీ రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక అల్లూరి జిల్లా కేంద్రంలో1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ భారీగా అక్రమ నిర్మాణాలు కట్టడాలు చేపడుతున్నారు. కంచె చెల్లు మేసిన చందంగా రెవెన్యూ పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. గిరిజన ప్రాంతంలో గిరిజన ఇతరులు చట్టాన్ని ఉల్లంఘిస్తూ అతిక్రమిస్తూ ప్రైవేట్ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని భారీ బవంతులు వ్యాపార సముదాయాలు నిర్మించుకుంటున్నారు. గిరిజన హక్కులు చట్టాలను అవహేళన చేస్తూ రెవెన్యూ పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై స్థానిక గిరిజనులు ఆ శాఖ అధికారులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా జిల్లా కేంద్రంలో భూదంద నడుస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. గిరిజన హక్కులు చట్టాలను కాపాడే అధికారులు గిరిజనేతరుల చేతిలో కీలుబొమ్మలా మారారని దీనిపై దృష్టి సాధించి జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. స్థానిక చింతల వీధి, పాడేరు పట్నం తదితర ప్రాంతాలలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు ప్రైవేట్, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని గిరిజనేతారులు నిర్మించుకుంటున్నారని గిరిజన ప్రజలకు రెవెన్యూ, పంచాయతీ అధికారుల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

దొంగలున్నారు తస్మాత్ జాగ్రత్త...

విశాలాంధ్ర - మారేడుమిల్లి : అల్లూరి జిల్లా మారేడుమిల్లి లో మోటార్ సైకిల్ చోరీకి గురైంది. శీరసం పోట్టి దొర అనే వ్యక్తి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అడ్డతీగలలో వంట కుక్ గా పనిచేస్తున్నాడు. ఇతని భార్య స్థానిక కే బి హెచ్ ఎస్ పాఠశాలలో నైట్ వాచ్మెన్ గా పనిచేస్తూ స్థానిక రేడియో సెంటర్ వీధిలో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం తన భార్యని చూడడానికి తన మోటార్ బైక్ మీద వచ్చి మోటార్ బైక్ బయట పెట్టి తాళం వేసి ఉంచారు.అదే రోజు రాత్రి సమయంలో బైక్ దొంగిలించబడినట్టు గుర్తించి ఉదయాన్నే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా కొన్ని రోజులు గా స్థానికంగా దొంగలు అక్కడక్కడా చోరీకి పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి రావటంతో ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు బైక్ చోరీకి పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగ కాల పరిమితి రద్దు చేయాలి

వెలుగు వివోఏ మండల అధ్యక్షుడు చిట్టిబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : వెలుగులో యానిమేటర్స్, వివోఏ ఉద్యోగుల కాల పరిమితి రద్దు చేయాలని వెలుగు (వివోఏ) మండల అధ్యక్షుడు పి చిట్టిబాబు అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయం ఎదుట వెలుగు సిబ్బందితో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు వెలుగు సంస్థలో పనిచేస్తున్నామని, తమ సిబ్బంది ప్రమాదవశాత్తు మరణిస్తే తమ కుటుంబానికి భరోసా లేకుండా పోయిందని, దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడవలసిన పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, వెలుగు ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ ఉద్యోగికి కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు వివోఏలు పాల్గొన్నారు.

మిరియాలు చెట్టు నుంచి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చింతపల్లి : మిరియాల చెట్టు నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నబరడ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పెదబరడ పంచాయతీ పరిధిలోని చిన్నబరడ గ్రామానికి చెందిన మామిడి లక్ష్మణరావు (40) మిరియాలు కోతకు వెళ్లి మిరియాలు సేకరిస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి మిరియాల చెట్టు నుంచి క్రింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు లక్ష్మణరావు హుటహుటీన లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లక్ష్మణరావు మృతి చెందాడు. సంఘటనపై చింతపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రక్తహీనతకు చెక్ పెట్టేందుకే ' డీ వార్మింగ్'

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి.

విశాలాంధ్ర - చింతపల్లి : రక్త హీనత కు చెక్ పెట్టి పిల్లలను ఆరోగ్య వంతులుగా తయారు చేయడమే " డీ వార్మింగ్ " ప్రధాన ఉద్దేశమని ఐ సీ డీ ఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ సూర్య లక్ష్మి అన్నారు. ఆ శాఖ చింతపల్లి ప్రాజెక్ట్ పరిధ లోని కృష్ణాపురం, గొందిపాకల, పెదబరడ, చిత్రాలగొప్పు అంగన్వాడీ కేంద్రాలను స్థానిక ఐ సీ డీ ఎస్ ఇంఛార్జి ప్రాజెక్ట్ అధికారిణ రమ్య తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కృష్ణాపురం, గొందిపాకలలో పిల్లల యొక్క ఎత్తు, బరువు తూచి వారి తల్లులకు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని సూచించారు.పాలు, పండ్లు, ఉడికించిన గుడ్లు, ఆకు కూరలు అధికంగా తినిపించాలని, పిల్లలు తిరిగే, పెరిగే పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఆహారం తినిపించేముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అవగాహన కల్పించారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో స్వయంగా పౌష్టికాహారాన్ని తినిపించి ఫోటో తీసి పుస్తకంలో చేర్చాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ ఫోటోలన్నింటినీ సంబంధిత ప్రాజెక్ట్ అధికారి కలెక్టర్ కు సమర్పించాలన్నారు. ప్రతి శనివారం జిల్లా కలెక్టర్ బరువు తక్కువ ఉన్న పిల్లలపై రీ రివ్యూ నిర్వహిస్తారన్నారు. పిల్లల అభివృద్ధి పట్ల కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, బరువు తక్కువ గల పిల్లలు లేకుండా ఆరోగ్యవంతమైన బిడ్డల్ని అందించే సమాజం ఏర్పడాలని కలెక్టర్ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ డి వార్మింగ్ డే లో భాగంగా తనిఖీ చేసిన నాలుగు సెంటర్లలో పిల్లలకు ఆమె స్వయంగా డీవార్మింగ్ మాత్రలు అందించారు. డీవార్మింగ్ మాత్రలు తీసుకోవడం వలన పిల్లలు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఎదగడానికి తోడ్పడుతుందని తల్లులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న, నేషనల్ డీ వార్మింగ్ మాత్రలు తీసుకోని పిల్లలకు 18 వ తారీకున మరలా మాత్రలు వేయించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు సూపర్వైజర్ షేక్ గౌహరున్నీషా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినియోగదారులు హక్కులను తెలుసుకోవాలి

వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు జస్టిస్ జి.తనూజరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రతి వినియోగదారుడు తన హక్కుల గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలని వినియోగ దారుల ఫోరం జడ్జి జస్టిస్ జి.తనుజా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్క రించుకొని కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వినియోగదారుల హక్కుల పై పట్టణ ప్రాంతాలలో అవగాహన ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో పూర్తి అవగాహన లేదన్నారు. ఈ రోజులలో ప్రజలందరూ వినియోగదారు లేనని గుర్తించాలన్నారు. షాపులలో కొన్న వస్తువులే కాకుండా ఆన్లైన్ కొనుగోళ్లకు కూడా చట్టం వర్తిస్తుందని చెప్పారు. కొనుగోలు చేసిన వస్తువు పాడై పోయినా, తాము మోసపోయి నట్లు గుర్తించిన వెంటనే ఫోరమ్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి కొనుగోలుకు బిల్లు తప్పక తీసుకోవాలని, గ్యారంటీ లేదా వారంటీ పరిమితి, ఎక్స్పైరీ తేదీ చూసి కొనుగోలు చేయవలసి ఉంటుందన్నారు. రూ.50 లక్షల ఖరీదు వరకు ఉన్న వస్తువులపై హక్కులు వర్తిస్తాయన్నారు. కొనుగోలు చేసిన సరుకు లేదా వస్తువులో నాణ్యత సేవలలో లోపాలను గుర్తించినట్లయితే తప్పకుండా అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో ఇన్చార్జి డిఎస్ఓ సి.ఆర్.కళ్యాణి, వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు కాంద్రేగుల వెంకట రమణ, ఔషధ నియంత్రణ ఏడి అభిప్రియ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వి లక్ష్మమ్మ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం. శ్రీలత అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శారదాబాయి, ఏఎస్ఓ నందకిషోర్, డీటీలు అప్పలనాయుడు, లీల, వినియోగదారుల సంఘాలకు చెందిన కె.జగన్నాథరావు బి.జగ్గప్పారావు ఆర్.రాం బాబు ఎఫ్.పి. షాప్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కే. శేషుబాబు జిల్లాలో ఉన్న వినియోగదారుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

కలుషిత ఆహారం తిని ఐదేళ్ల చిన్నారి మృతి

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని గన్నెల పంచాయతీ తడక గ్రామంలో కలుషిత ఆహారం తిని గ్రామానికి చెందిన మీనాక్షి అనే ఐదేళ్ల చిన్నారి మృతి చెందింది. మరో 12 మంది అస్వస్థతకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు బుధవారం ఉదయం వారిని గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మంగళ వారం ఉదయం తడక గ్రామానికి చెందిన ఒకే కుటుంబం సభ్యులు వారంతా నిలువ ఉన్న మాంసం తిన్నట్లు తెలిసింది. దీంతో కొద్దీ గంటలకు వారంతా అస్వస్థతకు గురికాగా మామిడి మీనాక్షి అనే చిన్నారి వాంతులు విరేచనాలతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సమాచారం అందుకున్న గన్నెల వైద్య ఆరోగ్య సిబ్బంది బుధవారం ఉదయం గ్రామానికి చేరుకొని అస్వస్థతకు గురి అయిన 12 మందికి ఆసుపత్రిలో చేర్పించి తక్షణ చికిత్స అందించారు. అస్వస్థతకు గురైన వారిలో మామిడి బిమల (60), అప్పలమ్మ(35),గేమ్మెలి కలిమ (45), మామిడి చిన్నమ్మ (60), మామిడి రంగారావు (50), మామిడి సింహాద్రి (32),మామిడి పైడన్న,అప్పారావు తదితరులు ఉన్నారు. కాగా మామిడి శ్రీవల్లి (3) చిన్నారి కూడా తీవ్ర అస్వస్థతకు గురైంది.ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని గన్నెల వైద్యాధికారులు సిబ్బంది పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మేక చనిపోయిందని విషయం తెలియక ఆ మాంసం తినడం వలన ఒకే కుటుంబనికి చెందిన సభ్యులంతా అస్వస్థతకు గురైనట్లు చిన్నారి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో ఆహారం భుజించేటప్పుడు నిల్వ మాంసం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏది పడితే అది తింటే ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వైద్యాధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ఘటనలు దృష్టిలో పెట్టుకొని ఆహారం ఉండేటప్పుడు ఆహారం వండేటప్పుడు భుజించేటప్పుడు ముందుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ తక్షణం రద్దు చేయాలి

విశాలాంధ్ర - కొయ్యూరు : ప్రభుత్వం తీసుకొచ్చిన వివోఏ ల మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ తక్షణం రద్దు చేయాలని వివోఏ ల మండల అధ్యక్షురాలు దబ్బా శాంతకుమారి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మండలంలో గల వివోఏ లంతా వెలుగు కార్యాలయం ఎదుట ఒకరోజు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శాంత కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ వల్ల తమకు ఉద్యోగ భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల కాలంగా వివోఏలుగా సేవలందిస్తున్న తమ సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏ లందరికీ హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని నెలసరి వేతనం 10 వేలు అందివ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు గౌరవ అధ్యక్షుడు సూరిబాబు మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. 8 వేల చాలీచాలని జీతంతో వివోఏలు ఇబ్బందులు పడుతున్నారని, మరో 2 వేలు గ్రామైక్య సంఘాల నుండి తీసుకోవాలని అధికారులు చెబుతున్నప్పటికీ గ్రామైక్య సంఘాల్లో నిధులు లేకపోవడం వల్ల వారెలా తీసుకుంటారని ప్రశ్నించారు. గ్రేడింగ్ పేరుతో వేతనంలో కోత విధించడం తగదన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 20న చేపట్టనున్న పాడేరు ఐటిడిఏ ముట్టడి కార్యక్రమంలో వివోఏ లంత పాల్గొని విజయవంతం చేయాలని శాంతకుమారి సూరిబాబులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వివోఏ సంఘ ప్రతినిధులు మల్లేష్ చిన్ని భవాని శోభన్ బాబు తదితర పలువురు పాల్గొన్నారు.

బడ్జెట్ లో స్కీమ్ వర్కర్లకు కేటాయింపులు జరగాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టే బడ్జెట్లో స్కీం వర్కర్లకు సంబంధించి ప్రత్యేక కేటాయింపులు చేయాలని ఏఐటయూసీ జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. న్యాయమైన కోరికలు తీర్చాలని అందర్నీ ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని , సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం సమాన పనికి సమాన వేతనం ,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈనెల 17న ఏఐటీయుసి ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ధర్నాకు స్కీం వర్కర్లైన ఆశ , అంగన్వాడి ,మధ్యాహ్న భోజన పథకం ,స్కూల్ ఆయాలు ధర్నాలో పాల్గొనిధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుచాలా అన్యాయం చేస్తున్నాయని ఆశా వర్కర్లకు కరోనా సమయంలో 6000 రూపాయలు చెల్లిస్తామని ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం చాలా దురదృష్టకరం అలాగే కరోనాలో చనిపోయిన ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా , ఇంటికి ఉద్యోగం ఇస్తానన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దానిపై నోరు మెదవడం లేదని అన్నారు. అలాగే స్వచ్ఛభారత్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్సు మరియుఆయా గా పిలువబడే కార్మికులకు గత పెండింగ్ వేతనాల్లో30 నెలల గాను కేవలం 18 నెలలు మాత్రమే ఇచ్చి12 నెల జీతాలు అడగకూడదని కేవలం ఇప్పుడు పనిచేసే వేతనాలు మాత్రమే అడగాలని అధికారులు బెదిరిస్తున్నారు. దారిద్రరేఖకుదిగువన ఉన్నఈ ఆయాల పొట్టగొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఇకనైనా జగన్ మోహన్ రెడ్డి కి వీరిపైన ఏమైనా దయాదాక్షిణయాలు ఉంటే వారి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించేలా ఏర్పాటు చేయాలని, పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రం పనిచేయదని ఈ ఆయాల వేతనాలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తారని డిమాండ్ చేశారు. స్కీం కార్మికులకు గుర్తింపు కార్డులు ఏర్పాటు చేయాలని ,ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. .అదేవిధంగా ఈ నెల 17న జరగబోయే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఉక్కు ప్రైవేటీకరణ అంశంపై పునరాలోచించాలి

విశాలాంధ్ర - కుర్మన్నపాలెం : ప్రస్తుతం ఢిల్లీలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశంపై పునరాలోచన లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ కులస్తే గారు చెప్పటం సరికాదని, ప్రత్యామ్నాయంగా విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేయాలని పలుమార్లు విన్నవించామని ఉక్కుఅధికారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో లోక్ సభ ,రాజ్యసభ సభ్యులందరికీ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం విశాఖ ఉక్కును విలీనం చేయాలని దీని ద్వారా ఉక్కు ఉత్పాదనలో మరింత వృద్ధి సాధించగలమని విశాఖ ఉక్కును సమర్ధవంతంగా 7.3 మిలియన్ల ఉత్పత్తిని సాధించడమే కాక రాబోయే సంవత్సరాల్లో ప్లాంటును 20 మిలియన్ టన్నుల సామర్థ్యం మేరకు విస్తరించవచ్చని తద్వారా నిర్వాసితులందరికీ ఉపాధి లభిస్తుందని ఉత్తరాంధ్ర ప్రాంతం మరింత వృద్ధిచెందుతుందని దేశంలో ఉన్న నాణ్యత గల ఇనుప గనుల నుంచి ఉత్తమమైన ఉక్కును ఉత్పత్తి చేయడం ద్వారా దేశాభివృద్ధి సాధ్యమని ఉక్కు అధికారుల సంఘం తరపున లేఖలు వ్రాశారు. దేశాభివృద్ధికి ఎంతో ముఖ్యమైన ఉక్కు ఉత్పత్తి రంగాన్ని ప్రాధాన్యతా (స్ట్రాటజిక్) రంగంలో ఉంచాలని విద్య, వైద్యం , విద్యుత్, ఇంధన , డిఫెన్స్ , ఐటీ , ఆటోమొబైల్ ఇలా ఏ రంగం చూసినా ఉక్కు మీద ఆధారపడి ఉంటాయి. అలాగే ఉక్కు రంగం ఉద్యోగ కల్పనలో చాలా ముఖ్య పాత్ర వహిస్తుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పన చాలా తక్కువ స్థాయిలో ఉంటుంది . రిజర్వేషన్లు అమలు కావు. విచ్చలవిడిగా ఇనుప ఖనిజాన్ని అమ్ముకోవడం అంటే తిరోగమనమే . రాబోయే భవిష్యత్తులో ఉక్కుని దిగుమతి చేసుకోవాల్సిన ఆగత్యం ఏర్పడుతుంది. సిమెంటు లాగా ప్రభుత్వ రంగం లేకపోతే ధరలపై నియంత్రణ ఉండదు. స్వచ్ఛభారత్ టాయిలెట్ నుంచి ఆత్మ నిర్భర్ రాకెట్ల వరకు ఉక్కు కీలక పాత్ర వహిస్తుంది. కాబట్టి ఉక్కు రంగాన్ని ప్రాధాన్యతా రంగంలో ఉంచాలని కోరారు . నేషనల్ స్టీల్ పాలసీ ప్రకారం ఓ పక్క ప్రభుత్వం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ను మరో15 మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించాలని, దీనికోసం 2030 లోగా లక్ష కోట్ల పైగా పెట్టుబడులు పెట్టాలని ఒత్తిడి చేస్తూ , అందుబాటులో ఉన్న 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ ఉక్కును ర, నగర్ నార్ ఎన్ఎండిసి ఉక్కు కర్మాగారాన్ని తక్కువ ధరకు ప్రైవేట్ పరం చేయటం సరికాదని, ప్రైవేట్ రంగానికి వేరే భూములు కేటాయించి పెట్టుబడులను ఆకర్షించాలని కోరారు. ఈ సందర్భంగా ఉక్కు అధికారుల సంఘం కార్యాలయం సీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఉక్కు మాజీ డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ కేకే రావు గారు పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కుతో ఆంధ్రులకు చాలా అనుబంధం ఉందన్నారు . ఆయన విద్యార్థి దశలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో పాలుపంచుకోటమే కాక తదుపరి ఇంజనీరింగ్ అయిన తర్వాత విశాఖ ఉక్కు లో అధికారిగా సేవలందించడమే గాక డైరెక్టర్ ఆపరేషన్స్ స్థాయి వరకు చేరుకున్నారు. మొదటి దశ మూడు మిలియన్ టన్నుల స్థాపనలో, ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించడమే కాక విస్తరణకి అనుమతులు తేవడంలో కూడా పాలుపంచుకున్నారు. ప్రభుత్వ రంగం తో పాటు ప్రైవేటు రంగానికి భూమిని సేకరించి ఇవ్వాలంటే చట్టాలలో తగు మార్పులు తేవాల్సి ఉంటుందని సూచించారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో నుంచి విడదీసిన విశాఖ ఉక్కును తిరిగి స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం ద్వారా ఉక్కు రంగంలో ముందుకు వెళ్ళటానికి, ఉక్కు ఉత్పాదన మరింత లాభదాయకంగా చేయటానికి, దేశంలో ఉన్న నాణ్యమైన ఇనుపగనులను సక్రమంగా వినియోగించడానికి అవకాశం ఉందని తెలిపారు.

అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణంలో పలుచోట్ల జరిగిన దాడులలో బుధవారం నాడు అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న కొత్తపాలెం, పెద్దపల్లి గ్రామాలకు చెందిన వ్యక్తులను పట్టుకుని వారి వద్దనున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి,రిమాండ్ కి తరలించినట్లు టౌన్ ఎస్సై కె.పావినాయుడు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకముగా మద్యం తరలించినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

వెబ్ కేస్టింగ్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షన

విశాలాంధ్ర - పాడేరు : పాడేరు డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా విధానాన్ని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఐటిడిఎలోని కమేండ్ కంట్రోల్ రూమ్లో ఏర్పాటు చేసిన వెబ్ కేస్టింగ్ ద్వారా బుధవారం పర్యవేక్షించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఏడుగురు డిబార్ పాడేరు డివిజన్లో 16 పరీక్షా కేంద్రాలకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 4,789 మంది విద్యార్థులను కేటాయించారు. కాగా 362 మంది పరీక్షలకు గైరుయ్ హాజరయ్యారు. చూసి రాతలకు పాల్పడుతున్న విద్యార్థులను గుర్తించి సీలేరులో ఒకరిని, చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరుగురు విద్యార్థులను డిబార్ చేసినట్లు ప్రాంతీయ తనిఖీ అధికారి ఉమా రాణి తెలిపారు.

ఖరీఫ్ విత్తనాల కోసం 86 టన్నులకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర - మాకవరపాలెం : ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు గాను 86 టన్నులు వరి విత్తనాలు అవసరమని దీనికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని మండల వ్యవసాయాధికారి చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకి 845 క్వింటాలు విత్తనాలు అవసరమన్నారు. గత ఏడాది 820లో విత్తనాలు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే ప్రతీ రైతు ఈ క్రాప్ చేసుకోవాలని అప్పుడే రాయితీ విత్తనాలు పొందగలరని ఆయనన్నారు.

వందే భారత్ దువ్వాడలో ఆపాలి

విశాలాంధ్ర - గాజువాక : వందే భారత్ రైలు ను దువ్వాడ లో ఆపాలని గాజువాక నియోజక వర్గ సీపీఐ నాయకులు ఏల్లేటీ శ్రీనివాసరావు, జి.ఆనంద్ డీ.ఆర్ఎంకు విజ్ఞపి చేసారు. ఈ మేరకు విశాఖ రైల్వే డి.ఆర్ఎంకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల నూతనంగా ప్రవేశ పెట్టిన వందే భారత్ రైలు విశాఖ పట్నం రైల్వే స్టేషన్లో బయలు దేరి రాజమండ్రి వరకు హాల్ట్ లేదని, దువ్వాడ లో ఈ రైలు హాల్ట్ లేక పోవడం వల్ల ఈ ప్రాంత ప్రయాణికులు విశాఖపట్నం వెళ్లి ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు. వందే భారత్ రైలు దువ్వాడలో హాల్ట్ వుంటే స్టీల్ ప్లాంట్ ఎన్టీపీసీ, బెల్తో పాటు అనేక పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎంతో ఉప యుక్తంగా ఉంటుందని అన్నారు .రైల్వే ఉన్నతాధికారులు స్పందించి దువ్వాడ రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలు ను ఆపాలని విజ్ఞప్తి చేసారు.

యువతి అదృశ్యం...

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక బక్కులపనుకు లో నివాసం ఉంటున్న మునగపాక స్వాతి, వయసు (19) అనే ఆమె ఈ నెల 10.న మధ్యాహ్నం 2.00 గంటల సమయం లో ఇంట్లో తల్లి దండ్రులతో గొడవపడి ఇంట్లో నుంచి బయటకు వెళ్ళిపోయిందని తల్లిదండ్రులు తెలిపారు. ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేయటం జరిగిందని ఆమె కోసం తెలిసిన వాళ్ళు పాడేరు పోలీస్ స్టేషన్ నంబర్ 9440904230 కు తెలియ పరచగలరని ఎస్ఐ లక్ష్మణరావు ఓ ప్రకటనలు తెలిపారు.

స్పందన కార్యక్రమానికి దరఖాస్తుల వెల్లువ..

విశాలాంధ్ర - చింతూరు : ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సూరజ్ గనేరో ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం ఐటిడిఏ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ స్పందన కార్యక్రమంలో 42 దరఖాస్తులు స్వీకరించారు. భూ సమస్యలపై 7, ఆర్ఆర్ ప్యాకేజీ గురించి రెండు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ గురించి మూడు, సర్వే కోసం 3, ఉపాధి కోసం3 దరఖాస్తులు, వెబ్ ల్యాండ్ సమస్య కోసం 2, కుల ధ్రువీకరణ పత్రం కోసం 2, విద్యుత్ మేటర్ కోసం 4, ఇతర సమస్యలపై 16, మొత్తం 42 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ దరఖాస్తుల పరిష్కారానికి వివిధ శాఖలకు త్వరితగతిన పరిష్కారానికై ఆదేశాలు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

20,21 ,22 తేదీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటిక పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఈ నెల 20,21,22 తేదీలలో వివి రమణ రైతు భారతిలో ఉభయ తెలుగు రాష్ట్రాల ద్వితీయ ఆహ్వానపు నాటికల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిన్ననాయుడు తెలిపారు. బుధవారం రైతుబారతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సౌజన్యంతో జ్యోతి సరళ స్మారక కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నాటిక పోటీలు 20, 21, 22 తేదీలలో జరుగుతాయని చెప్పారు. 1975 లో మున్సిపల్ హైస్కూల్లో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలను ప్రతి రోజు సాయంత్రం 6:00 నుండి 9 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గవరపాలెం పరమేశ్వరి పార్కు సమీపంలో ఉన్న రైతు భారతి ఓపెన్ ఆడిటోరియంలో జరిగే నాటిక పోటీలను కళాభిమానులు విజయవంతం చేయాలని కోరారు. 20న స్వర్ణకమలాలు. నాన్న నేను వచ్చేస్తా నాటికలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 21న ది లాస్ట్ జడ్జిమెంట్, తపన, 22న కొత్త పరిమళం, పక్కింటి మొగుడు నాటికలు ప్రదర్శిస్తారని చెప్పారు. ఉత్తమ ప్రదర్శనకు 6000, రెండు, మూడవ ప్రదర్శనలకు మూడు, నాలుగు వేలు చొప్పున బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నాటికకు 16,000, దర్శకునికి వేయి, రచయితకు వేయ్యేసి చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత బహుమతుల కింద 2000 చొప్పున ప్రతి ఒక్కరికి అందజేస్తూ మెమొంటో ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకేష్, కె ఎం నాయుడు, కృష్ణ అప్పారావు, బాబి, జగత్ రావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు యుటిఎఫ్ వితరణ

విశాలాంధ్ర - కూనవరం : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన సోడే కన్నయ్య కుటుంబానికి బియ్యం దుప్పట్లు గిన్నెలు దుస్తులు వంట సామాగ్రి నిత్యవసర వస్తువులు నోట్ పుస్తకాలు వితరణగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్.కూనవరం యు.టి.ఎఫ్. వి.ఆర్.పురం కమిటీ సభ్యులు పి.కన్నారావు, ఎ.నాగేశ్వరావు, టి.సుబ్బారావు, యస్.నాగేశ్వరావు, కె.వెంకటచారి, యం.బాబు,కె.రవికుమార్, ఒ.మంగరెడ్డి, కె.రమేష్ బాబు,జె.వెంకటరెడ్డి, పి.సురేంద్ర, యం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు వైద్య శిబిరానికి మంచి స్పందన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్థానిక వుడ్ పేట జీ.వీ.ఎం.సీ ప్రైమరీ స్కూల్ జరిగిన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని జిల్లా విద్యాశాఖాదికారిణి వెంకటలక్ష్మమ్మ అన్నారు. బుధవారం జరిగిన ఉపకరణాల గుర్తింపు వైద్య శిభిరాన్ని పర్యవేక్షించి వైద్య బృందంతో మాట్లాడి దివ్యాంగుల కొరకు సూచించబడిన ఉపకరణాలు గురించి తెలుసుకొని, తనిఖీలను పరిశీలించారు. ఇదేవిధంగా రేపు చోడవరం, నర్సీపట్నంలలో నిర్వహించబోవు శిబిరాలను విజయవంతం చేయాలని సూచించారు. అలాగే శత శాతం అక్షరాస్యత సాధించడం కోసం దివ్యాంగుల విద్యకి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది అని దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే స్థానిక జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల మెయిన్ ఏర్పాటుచేసిన దివ్యాంగ బాలబాలికలకు ఉపకారణాల కొరకు నమోదు శిబిరాన్ని ప్రారంభ కార్యక్రమంలో అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి దివాకర్ పాల్గొని దివ్యాంగులకు ప్రభుత్వం అనేక సేవలు, సదుపాయాలు కల్పిస్తుంది అని అన్నారు. కార్యక్రమాల్లో జిల్లా సహిత విద్య సమన్వయకర్త శకుంతల,జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు, జి.సి.డి.ఓ వెంకటలక్ష్మి, సత్య ప్రసాద్, ప్రత్యేక ఉపాధ్యాయులు అప్పలరాజు, మహాలక్ష్మి నాయుడు, దేముడు బాబు, వరప్రసాద్, ఐ.ఇ.ఆర్పిలు, వివిధ మండలాల నుండి దివ్యాంగ బాలబాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామం మాజీ సర్పంచ్ జోగుపాత్రుడు సోదరి ఇటీవల మృతి చెందటంతో జోగిపాత్రుడు, అతని సతీమణి రాచపల్లి సర్పంచ్ సీతారాముడును టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పరామర్శించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఆర్వై.పాత్రుడు ఉన్నారు.

రామకృష్ణ మిషన్ సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - దేవీపట్నం : దాదాపు నాలుగు దశాబ్దాల కాలం నుంచి మన్యంలో పేద గిరిజనులకు మానవ సేవయే మాధవ సేవ అనే పరమావధి తో అతి తక్కువ ఖర్చుతో సంపూర్ణ ఆరోగ్యం అందిస్తున్న శ్రీ రామకృష్ణ మిషన్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ సంస్థ కార్యదర్శి స్వామి వినిశ్చలానంద మహారాజ్ జీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి మూడో శుక్రవారం దేవీపట్నం మండలంలోని పోతవరం గ్రామంలో ప్రతి ఆదివారం రంపచోడవరం శివారు సిరిగిందలపాడులో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటూ ఇంకా పేద ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ కో ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - చింతూరు : ల్లూరి సీతా రామరాజు జిల్లా యస్ పీ సతీశ్ కుమార్ సమాచారం మేరకు ఏ యస్ పి.కె.వి.మహేశ్వ రరెడ్డి, ఆదేశాల మేరకు సిఐయమ్.అప్పల నాయుడు పర్యవేక్షణలో యస్ఐ వి.సత్తిబాబు వారి సిబ్బంది తో కలిసి బుధవారం సుకుమామిడి గ్రామ శివారు వద్ద వాహనాల తనిఖీ చేయు సమయంలో సుకుమామిడి గ్రామం నుండి కన్నోడ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి 2 ప్లాస్టిక్ మూటలలో తరలిస్తున్న50 కేజిల గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.వీరిలో ఇద్దరు మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, ఒకరు ఒడిష, ఏనుగురే గ్రామానికి చెందిన వారు కాగ అదే గ్రామానికి చెందిన మరో ఒక వ్యక్తి పరారీలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏయస్ఐ వట్టబి రామయ్య, రాజేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ సత్తి బాబు సోమరాజు, రాజు, రవి చంద్ర కానిస్టేబుల్స్ సన్యాసిరావు, మురళి కృష్ణ, శివ ప్రసాద్, నరేశ్ మరియు ఏ. ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగు విఓఏల సమస్యలు పరిష్కరించాలి

రిలే దీక్షలు..మద్దతు తెలిపిన టిడిపి నాయకులు బోర్ర నాగరాజు

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక వెలుగు కార్యాలయం వద్ద బుధవారం వెలుగు వి ఓ ఏ లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే దీక్షలు చేపట్టారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని,ఓ ఎహె పాలసీ తీర్మానం చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. వీరికి మద్దతుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షురాలు:- ఎస్ . భాను మండల అధ్యక్షురాలు సువర్ణ, కిరణ్మయి వి ఓఏ లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కూనవరం : టేకులబోరు గ్రామానికి చెందిన ఎడ్ల రవి 25 బ్రెయిన్ స్ట్రోక్ తో కొద్దిరోజుల క్రితం మరణించిన విషయం విధితమే మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో వారి కుటుంబానికి బిజెపి పార్టీ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు కొత్తపల్లి గీత దృష్టికి తీసుకువెళ్లగా తాను ఉదారభావంతో ఈ నగదు సహాయం చేసినట్లు బిజెపి సీనియర్ నాయకులు నోముల రామారావు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తూరు వెంకటస్వామి టౌన్ ప్రెసిడెంట్ ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - హుకుంపేట : స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం అయ్యాయి. కస్తూర్బా గాంధీ కళాశాల, ఒకేషనల్ కళాశాల, జూనియర్ కళాశాల్లో చదువుతున్న మొత్తం 346 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 309 మంది విద్యార్థులు ఫస్ట్ ఇయర్ పరీక్షలకు హాజరైయ్యారని 37 మంది విద్యార్థులు పరీక్షలకు రాలేదని ప్రిన్సిపల్ సింహాచలం నాయుడు పేర్కొన్నారు. రెండు సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు గురువారం నుంచి పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ పేరుతో ఒక్కొక్క విద్యార్థి 2000 రూపాయలు చొప్పున ఇచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం, మొదటి రోజే మాస్ కాపీ మొదలైంది. పరీక్ష రాసిన సెల్పులు పరీక్ష రాసిన అనంతరం బయట పారేసిన స్లిప్పులు రిపోర్టర్లు కెమెరాలో బంధించారు.

భద్రత చర్యలు మధ్య ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో పోలీసులు అనువనోనా తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టారు. బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిమిత్తం నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించే ముందు విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేసి, పరీక్షలు పారదర్శ కముగా ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.

నూకాంబిక ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ.50 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ మండపంలో బుధవారం హుండీని లెక్కించారు. భక్తులు సమర్పించిన హీండి ద్వారా 125 రోజులకు గాను 50 లక్షల 44 వేల 71 రూపాయి నగదు, బంగారం 44.500 మిల్లీగ్రాములు, వెండి 2 కేజీల 40 గ్రాములు వచ్చిందన్నారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో లెక్కించడం జరిగిందని ఆయన వివరించారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయన్ని జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి ఆకస్మికంగా తనిఖీ చేసారు. జగనన్న భూరక్ష రీ సర్వే పనులను గూర్చి ఆమె వివరాలు అడిగి తెలుసుకొని, ఎలాంటి పొరపాట్లు కు తావు లేకుండా రీ సర్వే పనులను చేయాలని ఆమె రెవెన్యూ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. భూ సమస్యలన్నీ శాశ్వత పరిష్కారానికి రీ సర్వ్ ప్రక్రియ ఎంతగానో ఉపకరిస్తుందని ఆమె చెప్పారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో అందరూ భాద్యతగా ఉండాలని, ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేసి వాటిని కాపాడాలని ఆమె సూచించారు. తరువాత రికార్డ్స్ తనిఖీ చేశారు.

మహిళ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర భద్రాచలం సరిహద్దు లోనున్న సుందరయ్య నగర్ కాలని శివారు ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుందరయ్య నగర్ శివారు ప్రాంతంలో ఉన్న ముళ్ళ పొదలలో బుధవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉందని స్థానిక పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో సిఐ గజేంద్ర కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.